# SELF ASSESSMENT MODEL PAPER – IV – 2024-2025

| UDISE Code | Class : 7 |
|---|---|
| | Subject : TELUGU |
| Child ID | No.of Questions : 15 |
| | Total Marks : 35 |
| Child Name | Duration : 60minutes |

**సెక్షన్ – A : బహుళైచ్ఛిక ప్రశ్నలు – ప్రతి ప్రశ్నకి 4 ఎంపికలు ఉంటాయి. మరియు ఆ ఎంపికలలో ఒక ఎంపిక మాత్రమే సరైన సమాధానం అవుతుంది.** **10 × 2 = 20**

**1. కింది వాక్యాన్ని చదివి, గీత గీసిన పదానికి సరైన అర్థమును గుర్తించండి.**

మా మిత్రుడు దినేష్ అందరితోను చాలా స్నేహంగా ఉంటాడు. [ ]

A) అనుకూలం B) మైత్రి C) ఇష్టం D) చనువు

**2. కింది వాక్యాలను చదివి సమానార్థక పదాలను గుర్తించండి.**

దేవతలు అమృతం కోసం అంబుధిని మథించారు. ఉదధి నుండి చంద్రుడు పుట్టాడు. [ ]

A) దేవతలు, చంద్రుడు B) అమృతం, అంబుధి C) అంబుధి, ఉదధి D) అమృతం, ఉదధి

**3. కింది వానిలో ఉత్వ సంధికి చెందని పదాన్ని గుర్తించండి.** [ ]

A) భయమేల B) బాలుడని C) ఎదురెవ్వరు D) బడబాగ్ని

**4. కింది వాక్యంలో గీత గీసిన పదానికి సరైన పదవిభజనను గుర్తించండి.**

విష్ణు **గొప్పవాడుగదా** అని ఈశ్వర్, కమలేశ్ తో అన్నాడు. [ ]

A) గొప్ప + వాడుగదా B) గొప్పవాడు+ కదా C) గొప్ప + వాడుకదా D) గొప్పవాడు + గదా

**5. కింది వాక్యంలో గీతగీసిన పదానికి వికృతి పదాన్ని గుర్తించండి.**

దశరథుని **పుత్రుడు** శ్రీరాముడు. [

A) బుట్ట B) బొట్టే C) బోట్టె D) బొట్టె

**6. కింది వాక్యాన్ని చదివి క్రియను గుర్తించండి.**

అరుణ వంట చేసింది. [ ]

A) అరుణ B) వంట C) చేసింది D) ఏదీ కాదు

**7. కింది వానిలో షష్ఠీ తత్పురుష సమాసానికి చెందిన పదాన్ని గుర్తించండి.** [ ]

A) కూరగాయలు B) నా పుస్తకం C) రెండు జడలు D) తిండిగింజలు

**కింది గద్యాన్ని చదివి అడిగిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

గార్గి మహాపండితురాలే కాక బ్రహ్మజ్ఞానం గల మహావిజ్ఞాని. ఆనాటి మహర్షులలో అగ్రేసరుడు, బ్రహ్మజ్ఞాని అయిన యజ్ఞవల్క్యునితో పలుమార్లు వాద ప్రతివాదాలు చేసిన మహాపండితురాలు. పురుషులతో పాటు ఉపనయనం చేసుకుని యజ్ఞోపవీతాన్ని (జంధ్యం) ధరించి శాస్త్రచర్చలు చేసిన విదుషీమణి. ఈమె జనకమహారాజు ఆస్థాన పండితురాలు. పురుషులతో పాటు స్త్రీలకు సమాన ప్రతిపత్తే కాకుండా ఏ విషయంలోనూ స్త్రీలు పురుషులకు తీసిపోరని చాటిన మహిళ గార్గి.

8. గార్గి ఎవరి ఆస్థాన పండితురాలు ? [ ]

A) యజ్ఞవల్క్యుడు B) జనకమహారాజు C) విదుషీమణి D) బ్రహ్మజ్ఞాని

9. 'యజ్ఞోపవీతం' అనే పదానికి అర్థమేమిటి? [ ]


https://www.schools360.in/

A) జంధ్యం B) విదుషీమణి C) పండితురాలు D) బ్రహ్మజ్ఞానం

10. బ్రహ్మజ్ఞానం గల మహావిజ్ఞాని ఎవరు ? [ ]

A) జనకమహారాజు B) గార్గి C) బ్రహ్మజ్ఞాని D) యజ్ఞవల్క్యుడు

**సెక్షన్ – B: మీ జవాబు పత్రంలో ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.** **3 × 2 = 6**

11. కింది పదాలకు అర్థాలు రాసి, సొంత వాక్యాలు రాయండి.

1. **అనురాగం:** ------------------------------------------------------------
2. **ఆనందం :** ------------------------------------------------------------

12. లలిత కళలు ఎన్ని? అవి ఏవి?

13. కింది పదాలను చదివి **సంబంధంలేని పదాలను** గుర్తించి రాయండి.

1. వీణ, మద్దెల, ఫిడేలు, తంబూర -------------------------
2. దుఃఖం, బాధ, ఉత్సాహం, ఏడుపు -------------------------
3. నాట్యం, చిత్రలేఖనం, సంగీతం, కబడ్డీ -------------------------
4. కవిత, చరిత్ర, పాట, పద్యం -------------------------

## సెక్షన్ – C

14. **క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా సమాధానాలు రాయండి.** **4 × 1 = 4**

అ) అక్కాచెల్లెళ్లు ఏడుస్తారు. అయితే దగ్గర చేరలేరు (ఈ **పొడుపుకథ**కు సమాధానం రాయండి)

ఆ) కింది వాక్యాలను చదివి, గీత గీసిన పదాలకు **వ్యతిరేక పదాలను** రాయండి.

1. ఈ రోజు జరగబోయే తెలుగు పరీక్షను **తాత్కాలికం**గా వాయిదా వేశారు.
2. ధరణి **న్యాయం** కోసం కోర్టు మెట్లు ఎక్కింది.

ఇ) పూజిత పాఠాన్ని చదువుతున్నది. ( ఈ వాక్యంలోని **కర్త, కర్మ**లను గుర్తించి రాయండి)

ఈ) **కింది పట్టికలోని పదాలను ఉపయోగించి వాక్యాలు రాయండి**.

| | | |
|---|---|---|
| తల్లికి పిల్లల | అందు | కోసల దేశం ఉంది |
| సరయు నదీతీరం | | అనురాగం ఉంది |

------------------------------------------------------------

------------------------------------------------------------

## సెక్షన్ – D

**కింది ప్రశ్నకు జవాబు రాయండి.** **1 × 5 = 5**

15. **'బాలచంద్రుని ప్రతిజ్ఞ'** పాఠం సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి.